# అబద్ధ బోధకుల క్రిస్మస్ డిశెంబర్ 25

డిశంబర్ నెల వస్తుందనగానే మనకు తరచుగా వినిపించే మాట క్రిస్టమస్. క్రిస్టమస్ అనగా క్రిస్టోస్ మాస్ అంటే "సూర్య దేవుని పండుగ" అని అర్థం, ఈ తప్పుడు పండుగను క్రీ॥శ॥ 354లో లైబేరియన్ అనునతడు డిశంబర్ 25న మెస్సీయ జన్మదినంగా చేయాలని సంఘాలకు ఆదేశించాడు. అపొస్తలులు ఎవరూ దీనిని ఆచరించలేదు. మెస్సీయ ఆచరించమని బైబిలులో ఎక్కడా ఆజ్ఞాపించలేదు. ఎన్‌సైక్లోపీడియాలన్ని యిది క్రైస్తవుల లేక యూదుల పండుగ కాదని ఖండిస్తున్నవి.

నిమ్రోదు తన తల్లియైన సెమిరామిస్‌తో అక్రమసంబంధం వలన అతని మరణానంతరము తమ్మూజు అను బిడ్డను కనినది. ఈ సెమిరామిస్ (ఆకాశపురాణి) నిమ్రోదు మరణము అనంతరము ఆత్మరూపిగా సంచరించుచున్నాడనియు, చనిపోయి సూర్యునిలో ఐక్యమైపోయిన నిమ్రోదు తన గర్భం ద్వారా తన ప్రజలను ఏలుటకు వచ్చుచున్నట్లుగాను, ఎండిపోయిన ఒక మొద్దు నుండి సతతహరిత వృక్షము (ఇదే క్రిస్టమస్ చెట్టు) మొలిచినట్లును ఆ పచ్చని చెట్టు క్రింద నున్న బాలునికి ప్రజలందరూ కానుకలు అర్పించుచుండుటయు, ఆ పచ్చని వృక్షమును ఆరాధన స్థలమందుంచిన యెడల నిమ్రోదు దీవెనలు ఉంచుననియూ కల గని ప్రజలకు బోధించినది. డిశెంబర్ 24 రాత్రి తమ్మూజు పుట్టగా డిశెంబర్ 25న అతనికి **T-Mass (Tammuz Mass)** అను పేరుతో పండుగ జరుపమొదలిడిరి. అంతకు ముందు ఇది యూలీ పండుగ తరువాత ఇదే పండుగ **X-Mass** గాను, అటు తరువాత రోమన్ కథోలిక్ మత గురువుల ద్వారా **Christ Mass (XT-Mass)** గా అవతారమెత్తింది.

**"సిరి"** అనే ఒకామె ఇచ్చిన చరిత్ర సారాంశంలో "యూరఫ్ వాళ్ళు తమవైన ఆచారాలను, సాంప్రదాయాలను క్రైస్తవ్యంలో కలిపేసారు. విగ్రహారాధికులైన / అన్యులైన సూర్య దేవుని పండుగను మెస్సీయ పుట్టికకు మెలిపెట్టేసి ఆచరిస్తున్నారు.

**దీపాలు, కొవ్వొత్తులు** ధీర్ సాంప్రదాయంలోనివి ఇవి సూర్యునికి గుర్తు.

**క్రిస్మస్ తాత** 5 శతాబ్ధానికి చెందిని సన్యాసి నికోలాస్ డచ్ దేశస్తుడు. ఇతనికి పిల్లలంటే ఇష్టం. పేద పిల్లలకు బహుమతులు ఇచ్చేవాడు. ఈయనకు సెయింట్ నికోలాస్ అని పేరు. డచ్ బాషలో దీనిని సాంట్ నిక్లాస్ అని ఉచ్చరిస్తారు. అదే "శాంతాక్లాజ్" గా మారిపోయింది.

**క్రిస్టమస్ ట్రీ** ఇది జర్మనీలో పుట్టిన ఆచారం 8-9 శతాబ్ధాలలో సెయింట్ బొనిఫెస్ అనే క్రైస్తవ సన్యాసి ఫిర్ చెట్టుకొమ్మలతో "క్రిస్టమస్ చెట్టు" మొట్టమొదటిసారిగా తయారు చేసాడు. భూతప్రేతాలు రాకుండా పచ్చని చెట్లతో అలంకరించుకొనే ఆచారం యూరఫ్‌లో ఉంది.

**గ్రీటింగ్ కార్డు** 1843లో జాన్ కాల్‌కట్ హోప్లే అనే ఇంగ్లీషు చిత్రకారుడు మొదటిసారిగా క్రిస్టమస్ కార్డు తయారు చేసాడు. ఆ సంవత్సరము వెయ్యి కార్డులు మాత్రమే అమ్ముడయ్యాయి.

**కారల్స్** యివి ప్రాచీన గ్రీకు నాట్యం కోరాలిస్‌లో నుండి పుట్టింది. ప్రెంచి వారు వేణు వాద్యాన్ని తీసేసి పాటను బోధించారు. అవే కీర్తనలు (కారల్స్) గా ప్రచారంలోకి వచ్చాయి.

**నక్షత్రం** కూడా అన్యాచారాలలో ఒకటి. ఇది సూర్యదేవుని జన్మదినం (వాటిలస్ ఇన్ వికీ) ఇది చరిత్ర చెపుతున్న సాక్ష్యం.

ఇక క్రైస్తవ బోధకుల అబద్ధాలంటారా లూసీఫర్ గాడ్ని మించిపోయారు. వాక్యం తెలియని వారికి అవి గ్రీటింగ్ కార్డులు కాని వాక్యం తెలిసిన వారికి అవి సాతాను యొక్క చీటింగ్ కార్డులు. క్రిస్టమస్ క్యాసెట్లు **"ఏమి తెచ్చావు క్రిస్మస్ తాతా?"** బైబిల్లో ఎక్కడున్నాడో ఈ తాతను కాస్త చూపించమని ఆ రచయితను అడగండి. చర్చిల్లోను, క్యాసెట్లలోను, రేడియోల్లోను, టి.వి.ల్లోను, పత్రికల్లోను ఎలా మోసం చేస్తూ ప్రసంగాలు చేస్తున్నారో ప్రజలే తెల్సుకోవాలి. లోలోపల ఐక్యత లేకపోయినా **"ఐక్య క్రిస్మస్"** కి మాత్రం వీరి ఐక్యత చూస్తుంటే మెస్సీయాను మ్రాను కెక్కించండి అని ఏక కంఠంతో కేకలు వేసిన వారి ఐక్యత వలె ఉంటుంది. తప్పుడు పనులు చేయడాన్కి ఉన్నంత ఐక్యత మంచికి లేదు. తప్పుడు ప్రచారానికి జనం ఎక్కువే ఉంటారు. (యిర్మీయా 20:10)

మెస్సీయ 33 1/2 సం॥లు ఈ లోకంలో జీవించాడనీ, 3 1/2 సం॥లు సేవ చేస్తాడనీ చెపుతారు గదా? మరి డిశెంబర్ 25న పుడితే ఆయన మరణం వీరి బోధ ప్రకారం 6 నెలల తర్వాత అయిన జూన్ 25న వీరికి గుడ్ ఫ్రైడే రావాలి గదా? మీ చరిత్రలో ఎప్పుడైనా వచ్చిందా? అక్కడా మోసమే అదీ మోసమే.

ఇక రెవరెండ్లు, డాక్టర్లు, పాస్టర్లు, బోధలు వింటుంటే బలే హాస్యాస్పదంగా వుంటాయి. **"గొఱ్ఱెల కావరులు మంట కాచుకుంటున్నారట, అది చలికాలమట, పశువుల శాలలో మరియమ్మ మెస్సీయను ప్రసవించిందట"** మరి ఎక్కడ ఉన్నాయో ఈ ఘోరమైన అబద్ధములు? ఏ బైబిలులో చదివారో ఈ పచ్చి అబద్ధములు?

1. మంట కాచుకుంటున్నారా? **మంద కాచుకుంటున్నారా?**
   లూకా 2:8
2. చలికాలమా? ఎక్కడుంది ఈ మాట బైబిల్లో? రిఫరెన్సు చూపించండి.
   **(అసలు చలికాలం. చలిమంట మార్కు 14:67, లూకా 22:55, యోహాను 18:18 లో ఉంది. అది 6 నెలలు తరువాతైన నీసాను మాసం (మార్చి ఏప్రిల్) నెలల మధ్యలో వస్తుంది.)**
3. పశువుల శాలలో మరియమ్మ మెస్సీయాను ప్రసవించిందా?
   **లూకా 2:6,7 లో అలాగే వ్రాసివుందా? ఎందుకు చెపుతారు ఈ అబద్ధములు?**

**అయితే మరి మెస్సీయ ఎప్పుడు పుట్టాడు అంటారా! చాలా సింపుల్.**

పస్కా పశువునకు సాదృశ్యమైన మెస్సీయ బైబిలు మొదటినెలయైన నీసాన్/ఆబీబ్ 14వ తేదీన చనిపోయాడు. ఇక్కడ నుండి 6 నెలలు క్రిందికి వెళ్ళితే అదే ఆయన జన్మదినం. **అది బైబిలు నెలల ప్రకారం ఏతనీమ్ అనే ఏడవ నెల 15వ తేదీ పౌర్ణమి నాడు అదే పర్ణశాలల పండుగ మొదటి దినం.**

| | | |
|---|---|---|
| 1వ నెల నీసాన్ / ఆబీబ్ | ఎస్తేరు 3:7 | 14 మరణం |
| 2వ నెల జీఫ్ | 1రాజుల 6:1 | |
| 3వ నెల సీవాన్ | ఎస్తేరు 8:9 | |
| 4వ నెల తమ్మూజ్ | జెకర్యా 8:19 | 6 నెలల గ్యాప్ |
| 5వ నెల అవ్ | యిర్మీయా 52:12 | |
| 6వ నెల ఏలూల్ | నెహెమ్యా 6:15 | |
| 7వ నెల ఏతనీమ్ | 1 రాజులు 8:2 | 15 జననము |

**ఏతనీమ్ అనే ఏడవ మాసం మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వస్తుంది.** ఎపుడూ డిశంబర్‌లో రాదు. గనుక డిశెంబర్ నెలలో మెస్సీయ జన్మించలేదు.

డిశెంబర్ నెలలో లేక డిశెంబర్ 25న మెస్సీయ జన్మించినాడని బోధించు ప్రతీ సంఘము లేక సంఘ బోధకుడు అబద్ధమును బోధించుచున్నట్లే. అబద్ధికులకు అగ్నిగుండమే గదా! మీకు అగ్నిగుండం కావాలా? పరలోకం కావాలా?

**లేని వార్తను పుట్టింపకూడదు...................... దుష్కార్యమును జరిగించుటకై సమూహమును వెంబడించవద్దు. (నిర్గమ 23:1,2.)**

# యషువ మెస్సీయ జన్మదినము ఏతనీమ్ 15

డిశంబరు 25న మెస్సీయ పుట్టలేదనే సంగతి క్రిస్టమస్ గూర్చి బోధించేవారికి ఆచరించే వారికి తెలుసు. బైబిలు వాక్యాధారములు ఏమీలేవు. ఇది కేవలం రోమన్ కతోలిక్కుల గుడ్డిగా ప్రవేశపెట్టినదే గాని, చారిత్రాత్మక ఋజువులు గాని వాక్యాధారములు గాని లేవు. గనుక డిశంబర్ 25 అనునది 100% సాతాను బోధ. ఇది సాతాను బోధకుల ఆచార సాంప్రదాయం మాత్రమే.

అయితే బైబిల్లో ఆయన జననమునకు ఆధారములు ఉన్నవి. దయతో క్రింది భాగము లోని పటమును జాగ్రత్తగా పరిశీలించమనవి చేయుచున్నాను. బాప్తీస్మమిచ్చు యోహాను, యషువ మెస్సీయ యొక్క జననములు ఎలా ముడిపడియున్నవో అది ఎలా వేద సమ్మతమో గ్రహించగోరుచున్నాను.

జెకర్యా "అబీయా" తరగతికి చెంది యాజక క్రమము జరిగించు చుండగా యావెదూత వచ్చి అతనితో మాట్లాడినట్లుగా మనం లూకా 1:5-23 నందు చదువ గలము.

రాజైన దావీదు యాజకులను 24 తరగతులుగా విభజించినట్లు 1దినవృతాంతములు 24:7-18 ఋజువు పర్చుచున్నది. అందులో **అబీయా** తరగతి ఎనిమిదవ పక్షమునకు వచ్చుచున్నది. అంటే ఈ జెకర్యా యూదుల నాల్గవ నెలయైన తమ్యూజు 16వ తేది వరకు అతను తన యాజకత్వం జరిగించవలసియున్నాడు. జరిగించుచున్న సందర్భములలోనే యావెదూత యోహాను యొక్క జననమును గూర్చి తెలిపినాడు.

తన యాజకత్వం ముగించుకొని అవ్ అను ఐదవ మాసము 1వ తేదికి ఇల్లు చేరినాడు. లూకా 1:23 అదే రోజు తన భార్య యైన ఎలీసబెత్ గర్భము ధరించి అయిదు నెలలు ఇతరులకు కంటపడకుండెను. లూకా 1:24,25

ఎలీసబెత్‌నకు ఆరవనెల సమయంలో కన్య మరియకు మెస్సీయ జననవార్త గబ్రియేలను యావెదూత ద్వారా తెలుపబడెను. లూకా 1:26-38 వీరి నెలల తారతమ్యమును సమయమును గమనించండి.

**ఎలీసబెత్**

| | | | |
|---|---|---|---|
| 1. | 5వ నెల | అవ్ | 30 దినములు |
| 2. | 6వ నెల | ఏలూల్ | 29 దినములు |
| 3. | 7వ నెల | ఏతనీమ్ | 30 దినములు |
| 4. | 8వ నెల | బూల్ | 29 దినములు |
| 5. | 9వ నెల | కిస్లేవ్ | 30 దినములు |
| 6. | 10వ నెల | టెబెత్ | 29 దినములు |
| 7. | 11వ నెల | శెబాట్ | 30 దినములు |
| 8. | 12వ నెల | అదార్ | 29 దినములు |
| 9. | 1వ నెల | నీసాన్ | 30 దినములు |
| 10. | 2వ నెల | జీవ్ | 14 దినములు |
| | | | 280 దినములు |

బాప్తిస్మమిచ్చే యోహాను బైబిలు క్యాలెండరు ప్రకారం
2వ నెలయైన జీవ్ 14వ (ఏప్రిల్-మే) తేదీన జన్మించినాడు

**కన్య మరియ**

| | | | |
|---|---|---|---|
| 1. | 10వ నెల | టెబత్ | 29 దినములు |
| 2. | 11వ నెల | శెబట్ | 30 దినములు |
| 3. | 12వ నెల | అదార్ | 29 దినములు |
| 4. | 1వ నెల | నీసాన్ | 30 దినములు |
| 5. | 2వ నెల | జీవ్ | 29 దినములు |
| 6. | 3వ నెల | సీవాన్ | 30 దినములు |
| 7. | 4వ నెల | తమ్మూజ్ | 29 దినములు |
| 8. | 5వ నెల | అవ్ | 30 దినములు |
| 9. | 6వ నెల | ఏలూల్ | 29 దినములు |
| 10. | 7వ నెల | ఏతనీమ్ | 15 దినములు |
| | | | 280 దినములు |

మెస్సీయ బైబిలు క్యాలెండరు ప్రకారం 7వ నెలయైన
ఏతనీమ్ 15వ (సెప్టెంబర్-అక్టోబర్) తేదీన జన్మించినాడు

ఏతనీమ్ అనే ఏడవ మాసం మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వస్తుంది. ఎన్నడూ డిశంబర్‌లో రాదు.
గనుక డిశంబరు 25న మెస్సీయ పుట్టలేదని వాక్యము చెప్పుచున్న నగ్న సత్యము మీకు వాక్యం కావాలా? సాతాను ఆచారం కావాలా? మీరే కోరుకొనండి.

**యషువ మెస్సీయ జననమును తెలుపు పట్టీ, ఇంగ్లీషు నెలలు, తెలుగు నెలలుకి సరిపోవు హెబ్రూ నెలలు (బైబిలు నెలలు)**

బైబిలు క్యాలెండర్ కొరకై వ్రాయండి
ఎడిటర్: సత్యమునకై పోరాటం
మలికిపురం - 533 253

| మార్చి - ఏప్రిల్ | ఏప్రిల్ - మే | మే- జూన్ | జూన్ - జూలై | జూలై - ఆగష్టు | ఆగష్టు -సెప్టెంబర్ | సెప్టెంబర్ - అక్టోబర్ | అక్టోబర్ - నవంబర్ | నవంబర్ -డిశంబర్ | డిశంబర్ - జనవరి | జనవరి - ఫిబ్రవరి | ఫిబ్రవరి - మార్చి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| చైత్రము | వైశాఖము | జ్యేష్టము | అషాడము | శ్రావణము | భాద్రపదము | ఆశ్వయజము | కార్తీకము | మార్గశిరము | పుష్యము | మాఘము | ఫాల్గుణము |
| 1వ నెల 30<br>1దిన॥ 27:2 | 2వ నెల 29<br>1దిన॥ 27:4 | 3వ నెల 30<br>1దిన॥ 27:5 | 4వ నెల 29<br>1దిన॥ 27:7 | 5వ నెల 30<br>1దిన॥ 27:8 | 6వ నెల 29<br>1దిన॥ 27:9 | 7వ నెల 30<br>1దిన॥ 27:10 | 8వ నెల 29<br>1దిన॥ 27:11 | 9వ నెల 30<br>1దిన॥ 27:12 | 10వ నెల 29<br>1దిన॥ 27:13 | 11వ నెల 30<br>1దిన॥ 27:14 | 12వ నెల 29<br>1దిన॥ 27:15 |
| నీసాన్<br>ఎస్తేరు 3:7 | జీవ్<br>1 రాజులు 6:1 | సీవాన్<br>ఎస్తేరు 8:9 | తమ్మూజ్<br>జెకర్యా 8:19 | అవ్<br>ఎజ్రా 7:9 | ఏలూల్<br>నెహెమ్యా 6:15 | ఏతనీమ్<br>1 రాజులు 8:2 | బూల్<br>1 రాజులు 6:38 | కిస్లేవ్<br>నెహెమ్యా 1:1 | టెబేత్<br>ఎస్తేరు 1:6 | శెబాట్<br>జెకర్యా 1:7 | అదార్<br>ఎస్తేరు 3:7 |

రాజైన దావీదు ద్వారా సంవత్సరమునకు 24 తరగతులుగా విభజించబడిన యాజకులు వారి పక్షకాలములు 1 దినవృత్తాంతములు 24:7-18

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| యెహోయారీబు | యెదాయా | హారిము | శెయొరీము | మల్కీయా | మీయామిను | హక్కోజు | అబీయా | యేషూవ | షెకన్యా | ఎల్యాషీబు | యాకీము | హుప్పా | యెషెబాబు | బిల్గా | ఇమ్మేరు | హెజీరు | హప్పిస్సేను | పెతహయా | యెహెజ్కేలు | యాకీను | గామూలు | దెలాయ్యా | మయజ్యా |
| 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 |
| ఎలీసబెతకు తొమ్మిదవ నెల | | ఎలీసబెతకు పదియవ నెల 14వ తేదికి 280 రోజులు | | | | లూకా 1:5 లూకా 1:8 | | ఎలీసబెత్‌కు మొదటి నెల | | ఎలీసబెత్‌కు రెండవ నెల | | ఎలీసబెత్‌కు మూడవ నెల | | ఎలీసబెత్‌కు నాల్గవ నెల | | ఎలీసబెత్‌కు ఐదవ నెల | | ఎలీసబెత్‌కు ఆరవ నెల | | ఎలీసబెత్‌కు ఏడవ నెల | | ఎలీసబెత్‌కు ఎనిమిదవ నెల | |
| కన్యమరియకు నాల్గవ నెల | | కన్యమరియకు ఐదవ నెల | | కన్యమరియకు ఆరవ నెల | | కన్యమరియకు ఏడవ నెల | | కన్యమరియకు ఎనిమిదవ నెల | | కన్యమరియకు తొమ్మిదవ నెల | | కన్యమరియకు పదియవ నెల 15వ తేదికి 280 రోజులు | | | | | | | | కన్యమరియకు మొదటి నెల | | కన్యమరియకు రెండవ నెల | | కన్యమరియకు మూడవ నెల | |

Bro. ISAAC E. KUSUMA
మలికిపురం - 533 253

ఎలీసబెత్ అవ్ అనే ఐదవ నెలలో గర్భం ధరించి జీవ్ అనే రెండవ నెల 14వ తేదికి 280 రోజులు పూర్తి చేసుకుని బాప్తిస్మమిచ్చె యోహానుకు జన్మనిచ్చినది.
కన్య మరియ టెబేతు అనే పదవ నెలలో గర్భం ధరించి ఏతనీమ్ / టిష్రి అనే 15వ తేదికి 280 రోజులు పూర్తి చేసుకుని లోక రక్షకుడైన యషువ మెస్సీయకు జన్మనిచ్చినది

**మిషలేని పాపములో (యోహాను 15:22) జీవించక సత్యాన్వేషులై సత్యమును వెంబడించండి.**